క్లుప్తంగా

ఎన్నికల ప్రచార బాధ్యతలు అప్పగింత


సయ్యద్ అఫ్జల్ అహ్మద్

పహాడీషరీఫ్: లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ మైనార్టీల ప్రచార బాధ్యతలను బాలాపూర్‌కు చెందిన సయ్యద్ అఫ్జల్ అహ్మద్‌కు అప్పగించారు. ఆదివారం ఆలిండియా మైనార్టీ సెల్ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ఆయనను నియమించారు. అనంతరం అఫ్జల్ అహ్మద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని మైనార్టీలను ఏకతాటి పైకి తీసుకొచ్చి పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తానన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

వనస్థలిపురం: వనస్థలి క్రాంతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ సమీపంలోని హుడా పార్క్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్‌కు మధుమేహం, బీపీ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ లయన్ సాధు శ్యాంప్రసాద్, వనస్థలి క్రాంతి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వాసుదేవ రావు, ఎస్.లక్ష్మీనారాయణ, కోశాధికారి ఎస్.మహేష్ కుమార్, డా.ఎం.రామచంద్రరావు, సంధ్యారాణి, వీరప్ప, వెంకటస్వామి, ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

పేదలకు ప్రవేశాలు లేని విద్యా సంస్థలను బహిష్కరించాలి

హస్తినాపురం: మహాత్మాజ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి ఉత్సవాల గోడపత్రికను వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. హస్తినాపురం చౌరస్తాలో ఈనెల 11న మహాత్మాజ్యోతిరావు పూలే, 14న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు, అంబేడ్కర్ విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షుడు నందిగామ వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రమాణాలతో అందరికీ సమాన విద్య అందించాలన్నారు. పేదలకు ప్రవేశాలు లేని పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ యూనివర్సిటీలను బహిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో అన్నపోసల వెంకటేశ్, బొమ్మరఘురామ్ నేత, ఎస్.దుర్గయ్యగౌడ్, డాక్టర్ సత్యప్రకాశ్, రాపోలు లింగస్వామి, రామస్వామి, సతీష్‌కుమార్, యోగేశ్‌యాదవ్, ఎర్రోళ్ల వెంకటేశ్, గణేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

యాచారం: ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పురాతన దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ధరణి కమిటీ సభ్యుడు ముదిరెడ్డి కోదండరెడ్డి పేర్కొన్నారు. మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కొత్తపల్లి గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కోదండరెడ్డి, సావిత్రమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన దేవాలయాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు కట్టెకొమ్ముల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

చేవెళ్ల: ప్రతి ఒక్కరూ దైవ కార్యక్రమాల్లో పాలుపంచుకొని మానసిక ప్రశాంతత పొందాలని చందిప్ప మరకత శివలింగ ఆలయ కమిటీ చైర్మన్ సదానంద్‌గౌడ్ అన్నారు. ఆదివారం శంకర్‌పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలో ఉన్న బ్రహ్మసూత్ర మరకత శివలింగ ఆలయాన్ని హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త సుధీర్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శివలింగాన్ని దర్శించుకొని ఆలయ చరిత్రను చైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధికి తనవంతు సాయంగా 1,11,111 రూపాయలను చైర్మన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఎంతో పవిత్రమైన ఈ మరకత శివలింగాన్ని దర్శించుకున్న వారి కోరిన కోరికలు తీరుతున్నాయని చెప్పారు. అరుదుగా ఉండే మరకత శివలింగానికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని తెలిపారు. సందర్భంగా దాత సుధీర్‌జైన్‌ను ఘనంగా సన్మానించారు.

ప్రమాదాల నివారణకు బారికేడ్ల ఏర్పాటు

షాద్‌నగర్ రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కిషన్‌నగర్ గ్రామంలో గ్రామానికి చెందిన ప్రకాశ్‌గౌడ్ సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ఆదివారం బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. రహదారి నియమాలను పాటించి వాహనాలను నడపాలని తెలిపారు. బారికేడ్లను ఏర్పాటు చేయడంతో వాహన వేగాన్ని నియంత్రించి ప్రమాదాలు జరగకుండా చూడవచ్చన్నారు.

‘మైనార్టీ’ ఓటర్లే కీలకం


జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయం


మజ్లిస్ నాయకులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ రంజిత్ రెడ్డి

ఆవైపుగా కాంగ్రెస్ గురి
- 'గులాబీ' ఓటర్లను తిప్పుకొనే యత్నం
- ఇప్పటికే బీఆర్‌ఎస్‌కు షాకిచ్చిన కౌన్సిలర్లు
- చేవెళ్ల ఎంపీ సీటును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీలు

పహాడీషరీఫ్: లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని జల్‌పల్లి మున్సిపాలిటీలోని మైనార్టీ ఓట్లపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారించింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీ అన్ని అవకాశాలను అందిపుచ్చుకొని విజయం సాధించాలని భావిస్తుంది. ఈ క్రమంలోనే దాదాపు 60 వేలకు పైగా ఓటర్లు ఉన్న జల్‌పల్లి మున్సిపాలిటీలోని మైనార్టీ ఓట్లు కీలకంగా మారింది. వాటిని పూర్తిగా తమవైపుకు తిప్పకునేందుకు పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా ఈ ప్రాంతంపై పట్టున్న ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి బీఆర్‌ఎస్‌లోని ముఖ్య నాయకులు, కౌన్సిలర్లను తమ పార్టీలోకి చేర్చుకోవడంతో పాటు మజ్లిస్ నాయకులందరినీ మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. కాంగ్రెస్‌కు అన్ని విధాల మద్దతుగా ఉంటామని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించిన విషయం విధితమే. అందుకనుగుణంగానే పహాడీషరీఫ్‌లో మూడు రోజుల క్రితం నిర్వహించిన ఇఫ్తార్ విందులో రంజిత్ రెడ్డితో చైర్మన్ అబ్దుల్లా సాదిక్‌తో పాటు మజ్లిస్ ముఖ్యనేతలందరు పాల్గొనడం ఇందుకు బలాన్ని చేకూరుస్తోంది.

గులాబీ ఓట్లు హస్తానికి బదిలీ అయ్యేనా ?

2023 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ మున్సిపాలిటీలో 60 వేల మైనార్టీ ఓట్లకు గాను 27వేల ఓట్లు పోలయ్యాయి. ఇందులో బీఆర్‌ఎస్ ఏకంగా 19 వేలు, కాంగ్రెస్ ఏడు వేలు, బీజేపీ 500 ఓట్ల చొప్పున సాధించాయి. ప్రస్తుతం బీఆర్‌ఎస్ అధికారంలో లేకపోవడం, ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడడంతో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీల మధ్యే ప్రధాన పోటీ ఉండబోతుంది. ఇక్కడే కాంగ్రెస్ మైనార్టీ ఓట్లను తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తుంది. సాధారణంగానే మైనార్టీ ఓట్లు బీజేపీకి పడకపోవడం, ఇక బీఆర్‌ఎస్‌కు అనుకూలంగా ఉన్న ఓట్లను తమ వైపు బదిలీ చేయించుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు మొదలెట్టింది. ఇవీ ఎంత వరకూ ఆశాజనకంగా ఉండబోతుందో తెలియాల్సి ఉంది.

ఇప్పటికే బీఆర్‌ఎస్‌కు బిగ్ షాక్...

జల్‌పల్లి మున్సిపాలిటీలో ఏడెనిమిది నెలల క్రితం ఒక్క కౌన్సిలర్ కూడా లేకుండా కాంగ్రెస్ పరిస్థితి అధ్వాన్నంగా ఉండేది. ఈ మున్సిపాలిటీలో మొత్తం 28 మందికి గాను 15 ఎంఐఎం, 12 బీఆర్‌ఎస్, ఒకరు బీజేపీ ఉండేవారు. ఇందులో చైర్మన్ ఎంఐఎం పార్టీ అభ్యర్థి, వైస్ చైర్మన్ బీఆర్‌ఎస్ కౌన్సిలర్ ఉన్నారు. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ బీఆర్‌ఎస్‌కి చెందిన వైస్ చైర్మన్ ఫర్హానా నాజ్, సీనియర్ నాయకులు ఎక్బాల్ ఖలీఫా, సయ్యద్ యూసుఫ్ పటేల్, కొండల్ యాదవ్, కౌన్సిలర్లు శంషుద్దీన్, మజ్హర్ అలీ, సవూద్ అవల్గీ, పుష్పమ్మ, భాషమ్మ, నూరా, ఎంఐఎం నుంచి జింకల రాధిక, బీజేపీ నుంచి బుడుమాల యాదగిరిని తమ పార్టీలోకి చేర్చుకుంది. దీంతో ఆ పార్టీ మైనార్టీ నాయకులు, ఇతరుల చేరికలతో బలంగా కనిపిస్తోంది.

లిక్కి కృష్ణారెడ్డికి పితృవియోగం

పరామర్శించిన ఎమ్మెల్యే సబితారెడ్డి


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

బడంగ్‌పేట్: బడంగ్‌పేట్‌కు చెందిన 22వ డివిజన్ కార్పొరేటర్ లిక్కి మమత, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు లిక్కి కృష్ణారెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి లిక్కి కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత, నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, భాగ్యనగర్ బ్యాంక్ చైర్మన్ నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు అర్జున్, ఆనంద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, ఎర్ర జైహింద్, బండారు మనోహర్, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, గుర్రం ప్రసన్న వెంకట్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్లగూడం సంతోష్ శ్రీనివాస్‌రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనిత ప్రభాకర్, పి.సమరసింహారెడ్డి, బండ్లగూడ ఖాల్సా సహకార సొసైటీ ఉపాధ్యక్షుడు కొలన్ తిరుపతిరెడ్డి, చిగురింత బాల్‌రెడ్డి, పరామర్శించారు.

చేసిన పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు

కడ్తాల్: జీవితంలో మనం చేసిన మంచి పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కేశవరెడ్డి గార్డెన్‌లో, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి తండ్రి, గూడూరు నారాయణరెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై, గూడూరు నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఎస్‌పీఎస్‌సీ మాజీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు గూడూరు రవీందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, సూదిని రాంరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, విజయ్‌కుమార్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, ఎస్సీసెల్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు గోపాల్ పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణపై నిర్లక్ష్యం వద్దు

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి



ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి

షాద్‌నగర్: ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, ఆరోగ్యమే నిజమైన సంపద అని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రి నుంచి ఫరూఖ్‌నగర్‌లోని పురవీధుల గుండా వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. అందరూ పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని సమయానికి తీసుకోవాలని, నిత్యం శరీరానికి కావాల్సిన నీటిని తాగాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రోజు విధిగా వ్యాయామం చేయాలని, ఒత్తిడికి దూరంగా ఉండాలన్నారు. భోజనంలో మసాలాలు, కారం, పులుపు, వేపుడు పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే సమీపంలో ఉండే వైద్యులను సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలని, నిర్లక్ష్యం వ్యవహరిస్తే ప్రాణాలకే ప్రమాదమని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీరామ, రవికుమార్ ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్


ముస్లింలకు పండ్లు తినిపిస్తున్న గోపాల్



కందుకూరులో

కందుకూరు: మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్‌విందులని మైనార్టీ యూత్ నాయకుడు ఎండీ ఆసిఫ్‌జానీ, కోఆప్షన్ సభ్యుడు ఎండీ సులేమాన్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రావణ్, సైదులు, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్ కృష్ణనాయక్, సత్యనారాయణ, నర్సింహ, రాకేష్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుడాకాంప్లెక్స్‌లో..

హుడాకాంప్లెక్స్: రంజాన్ పురస్కరించుకుని ప్రజా సమస్యల పరిష్కార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ గోపాల్ ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆర్ గోపాల్ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపి పండ్లు, స్వీట్లు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ మహబూబ్, నవీన్‌గౌడ్, మునీర్ పటేల్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

టెట్ మినహాయించాలి


సీఎం రేవంత్‌రెడ్డికి పోస్ట్‌కార్డులు రాసిన ఉపాధ్యాయులు

పోస్ట్‌కార్డు క్యాంపెయిన్ ద్వారా సీఎంకు వినతి

ఇబ్రహీంపట్నం రూరల్: ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని పీఆర్టీయూ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షుడు డాక్టర్ వరకాల పరమేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలంలోని ఉపాధ్యాయులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డుల ద్వారా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వరకాల పరమేశ్ మాట్లాడుతూ నియామకమైన నాటి నుంచి సుమారు 20, 30 సంవత్సరాలు విధులు నిర్వహించారని వారికి ప్రమోషన్లు కల్పించకుండా నిబంధనల పేరుతో ఇబ్బందులు కలిగించడం బాధాకరమన్నారు. తమ సర్వీస్‌ను పూర్తి చేసుకొని రిటైర్డ్ అవుతున్న సందర్భంలో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అడ్డంకిగా మారిందన్నారు. ఈ విషయంలో వారికి మినహాయింపు ఇచ్చి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజు, చంద్రశేఖర్, గోవర్ధన్, మల్లేశ్, వెంకటేశ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



అబ్దుల్లాపూర్‌మెట్: జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల 1998–99 బ్యాచ్ విద్యార్థులు చదువుకొని 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చిన్ననాటి జ్ఞాపకాలు, తరగతి గదుల్లో చేసిన అల్లర్లు స్మరించుకున్నారు. కుటుంబ సభ్యుల క్షేమసమాచారం ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు యాదయ్య, నరేందర్, శ్యామ్, మురళీ, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్, మంగ, మంజులా, వనజ తదితరులు పాల్గొన్నారు.

గుడి మెట్ల నిర్మాణానికి విరాళం

యాచారం: మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలోని స్వయంభు లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ మెట్ల నిర్మాణానికి విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన పారెడ్డి శారదమ్మ జ్ఞాపకార్థం ఆమె చిన్న కూతురు మొయినాబాద్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సరిత, మహేందర్‌రెడ్డి దంపతులు ఆదివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు రూ.10,00,116లు విరాళం అందజేశారు. స్వయంభు దేవాలయ అభివృద్ధి కోసం మరింత ఆర్థిక సహాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుర్రం చెన్నకేశవరెడ్డి, వల్లంల బాల్‌రెడ్డి, మేకల యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖర్జూర పండ్ల పంపిణీ

కడ్తాల్: రంజాన్ పురస్కరించుకుని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి సహకారంతో, ముస్లింలకు ఖర్జూర పంపిణీ చేశారు. ఆదివారం మండల పరిధిలోని చరికొండ, రావిచేడ్, న్యామతాపూర్, సాలార్‌పూర్, ముద్విన్, ఎక్వాయిపల్లి గ్రామాల్లోని మజీద్‌లలో ముస్లింలకు ఖర్జూర పండ్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్, లింగం, మాజీ సర్పంచ్ విఠలయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, జనార్దన్‌గౌడ్, శ్రీను, చిన్నా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన చింతకుంట రమేశ్ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. ఆదివారం విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. శ్రీనివాసుయాదవ్ రూ. 3వేలు, ప్రభాకర్‌రెడ్డి రూ. 3వేలు, ఇస్రాయిపల్లికి చెందిన కృష్ణయ్యకు ప్రభాకర్‌రెడ్డి రూ. 3వేలు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అజీజ్, రాజు, వెంకటేశ్, కిరణ్, మహేశ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


విజేతలకు ట్రోఫీలు అందిస్తున్న నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని దెబ్బడగూడలో ఆదివారం డీపీఎల్ పేరుతో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలుగా నిలిచిన జట్లకు ఏనుగు జంగారెడ్డి రూ. లక్ష, ఎల్మటి దేవేందర్‌రెడ్డి రూ. లక్ష, జిట్టా రాజేందర్‌రెడ్డి రూ.50 వేలు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ సులేమాన్ రూ.50 వేలు నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలతో దేహధారుడ్యం, మానసికోల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెంచు గణేష్, దయాకర్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, రఘుబాబు, బండ నర్సింహ, తీగల జగదీశ్వర్‌రెడ్డి, మనోహర్‌గుప్తా, ఆర్ జైపాల్ నాయక్, డి జంగయ్య, శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, పి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం


కొహెడలో ప్రచారం నిర్వహిస్తున్న బూర నర్సయ్య గౌడ్

భువనగిరి లోక్‌సభ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

తుర్కయంజాల్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమర్‌ఖాన్ గూడ, కొహెడ, బ్రాహ్మణపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ ఇంటికి వెళ్లి టిఫిన్ చేశారు. సాయంత్రం బ్రాహ్మణపల్లి చౌరస్తా నుంచి తుర్కయంజాల్ వరకు ఆయన ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నోముల దయానంద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, బోసుపల్లి ప్రతాప్, బచ్చిగళ్ల రమేశ్, దాసరి మల్లేశ్, సానెం అంజయ్య, కొత్త రాంరెడ్డి పాల్గొన్నారు.